# ప్రజాజ్యోతి



# వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 10-11-2025 పేజీలు : 7


సిరిసిల్ల : కార్తీక మాసంలో కూరగాయల సహజంగా పెరుగుదల కనిపిస్తుంది. దీనికి మొంథా తఫాన్ తోడు కావడంతో పది రోజుల్లోనే కూరగాయల ధరలు మూడింతల పెరిగాయి. కోడిమాంసం ధర తగ్గుతూ పెరుగుతుండగా, గుడ్డు ధర మాత్రం పెరిగింది. దీంతో కూరగాయలు కొనుగోలు చేయడానికి సామాన్య ప్రజలు ఇబ్బందులు ఇబ్బందిపడే పరిస్థితి వచ్చింది. ఏ కూరగాయ ధర చూసినా కిలో రూ 80 నుంచి రూ 200 వరకు ధర పలుకుతోంది. మొంథా తుఫాను ప్రభావంతో కూరగాయల పంటలు దెబ్బతిని ధరలు పెరుగుదలకు తోడుగా రాజన్న సిరిసిల్ల జిల్లాకు ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలను దిగుమతి చేసుకోవడంతో ధరలు పెరిగిపోయాయని వ్యాపారులు చెబుతున్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు పప్పుదినుసులతోనే సరిపెట్టుకునే పరిస్థితి ఏర్పడింది. సిరిసిల్ల జిల్లా కేంద్రానికి బోయిన్‌పల్లి, వేములవాడ, సిరిసిల్ల, తంగళ్లపల్లి, ఇల్లంతకుంట, మండలాలతో పాటు సిద్ధిపేట, జిల్లాల నుంచి కూరగాయలు అమ్మకానికి రైతులు తీసుకవస్తారు. దీనితో పాటు ఆంధ్రాలోని అనంతపూర్, కర్నూల్, మహారాష్ట్రలోని లాతురూ, నాందేడు, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి కూరగాయల దిగమతి చేసుకుంటున్నామని వ్యాపారులు తెలిపారు. జిల్లాలో కూరగాయల ధరల పెరుగుదలతో సామాన్య కుటుంబాలకు అదనపు భారంగా మారింది. ఒక కుటుంబానికి అదనంగా వెయ్యి రూపాయలపైనే భారం పడుతుంది.



# కూరలు కుతకుత

# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

- ఇద్దరు చిన్నారులకు గాయాలు - ప్రమాదాలపై స్థానికులు ఆందోళన



భీమదేవరపల్లి: నవంబర్ 9 (ప్రజా జ్యోతి):
టిప్పర్ , ద్విచక్ర వాహనం ఢీకొని మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మంగళపల్లి లోచోటుచేసుకుంది. వంగర ఎస్ఐ దివ్య తెలిపిన కథనం ప్రకారం ఆదివారం ఉదయం రాంనగర్ నుండి ద్విచక్రవాహనం పై ముల్కనూర్ కి వెళుతున్న వ్యక్తిని ఎల్కతుర్తి నుండి హుస్నాబాద్ కు వెళుతున్న మట్టి టిప్పర్ లారీ అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బసిరెడ్డి శ్రీను(46) అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

మిగతా 2లో...

# టీఆర్ఎస్ అవినీతిపరులకు ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది

- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్

- ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారం



8 లో..

ఆత్మకూర్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):టీఆర్ఎస్‌నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రంమళ్లీఅధోగతి పాలవుతుందనిపరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తెలిపారు.

# జక్కు కృష్ణమూర్తికి దక్కిన జాతీయస్థాయి అవార్డు

**నేను ఎలా మరువను..! అనే కవితా శీర్షికకు అరుదైన గౌరవం**

**హర్ష వ్యక్తం చేసిన గ్రామస్తులు.. జక్కు కృతజ్ఞతలు**

**కమలాపూర్ నవంబర్ 09 (ప్రజా జ్యోతి)** ః హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన తెలుగు భాష ఉపాధ్యాయుడు జక్కు కృష్ణమూర్తికి అరుదైన గౌరవం దక్కింది. శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ , ఆర్యాణి సకల కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి 2025 రికార్డు కవితల పోటీలో కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ రచయిత, గాయకుడు, ప్రభుత్వ తెలుగు భాషోపాధ్యాయులు జక్కు కృష్ణమూర్తి గౌడ్ వ్రాసిన ఎలా నేను మరువనూ ! అను శీర్షికతో వ్రాసిన కవిత అత్యుత్తమ కవితగా ఎంపిక కాబడినట్లు దూడపాక శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఫిలిం భవన్ కరీంనగర్ లో జరిగిన జాతీయ స్థాయి రికార్డు కవితల పోటీలో ఉత్తమ కవితా రచయితగా జక్కు కృష్ణమూర్తి గౌడ్ కు ప్రముఖ రచయిత, కవి, విమర్శకులు, శతాదిక పుస్తక ప్రచరణ కర్త డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ , శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు పోర్ల వేణుగోపాల్ రావు , వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దూడపాక శ్రీధర్ గారల చేతులమీదుగా జ్ఞాపిక, శాలువ, బంగారు కంకణం ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు.




# రాజ్యాంగ హక్కుల సాధన రాజ్యాంగ రక్షణకై చలో ఢిల్లీ కరపత్ర ఆవిష్కరణ

**జాతీయ మాల మహానాడు మండల అధ్యక్షుడు పప్పుల గంగాధర్**

**ఎల్కతుర్తి నవంబర్09 (ప్రజా జ్యోతి)**ః ఎల్కతుర్తిలో జాతీయ మాల మహానాడు తరపున నవంబర్ 26న ఢిల్లీలో జరగనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభ ఛలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆదివారం మండల బాధ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో జాతీయ మాల మహానాడు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆరె కిశోర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజైన నవంబర్ 26న దళితులపై జరుగుతున్న దాడులు, హక్కుల ఉల్లంఘనలు, రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసే చర్యలపై ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద భారీ స్థాయి రాజ్యాంగ హక్కుల సాధన సభ నిర్వ హిస్తున్నామని తెలిపారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం ఈ దేశానికి ప్రజాస్వామ్య బాట చూపింది. అయితే 77 సంవత్సరాలు గడిచినా పాలక వర్గాలు దళితుల హక్కులను కాపాడే విషయంలో విఫల మవుతున్నాయి అని పేర్కొన్నారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డి.వి. చంద్రచూడ్ గావాయ్ పై కొన్ని రోజుల క్రితం సుప్రీం కోర్టులోనే మతోన్మాద లాయర్ షూ విసిరిన ఘటన దేశ అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తికే జరిగితే సాధారణ దళితుల పరిస్థితి ఎలా ఉంటుందని ప్రశ్నించారు.మాల జాతి సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత సాధించడానికి జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేసిన 1200 కిలోమీటర్ల మహా పాదయాత్ర, 10 లక్షల మందితో నిర్వ హించిన మహాసభ రాష్ట్ర ప్రభుత్వంపై ఎంతటి ఒత్తిడి తేవడానికైనా నిదర్శనం అని అన్నారు.ఇటీవల జీవో 99, జీవో 29 ద్వారా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ విధానంలో జరుగుతున్న అన్యాయంపై రాష్ట్రవ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడిని నిర్వహించారని, దాని ఫలితంగా ప్రభుత్వం పునఃసమీక్షకు జరిగిందని వివరించారు.అదే ఉత్సాహంతో, ఇదే స్ఫూర్తితో ఢిల్లీలో కూడా తమ గళం వినిపించాలని నిర్ణయించుకున్నందున నవంబర్ 26న ఛలో ఢిల్లీ" ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.నవంబర్ 25, 26 తేదీల్లో జరిగే ఢిల్లీ నిరసనల్లో మాలలు, మాల అనుబంధ కులాలు, దళితనాయకులు-కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాల శ్రీనివాస్ (మీడియా సెల్ కన్వీనర్), బత్తుల శ్రీనివాస్ (మండల ప్రధాన కార్యదర్శి), కర్రే తిరుపతి (యూత్ జిల్లా ఉపాధ్యక్షులు), పార్లపెల్లి పృధ్వీరాజు,గూడెం సురేందర్ మరియు ఇతర నాయకులు.



# టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**-ఇద్దరు చిన్నారులకు గాయాలు**

**- ప్రమాదాలపై స్థానికులు ఆందోళన**





**భీమదేవరపల్లి: నవంబర్ 9 (ప్రజా జ్యోతి)**: టిప్పర్ , ద్విచక్ర వాహనం ఢీకొని మృతి చెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మంగళపల్లి లోచోటుచేసుకుంది. వంగర ఎస్ఐ దివ్య తెలిపిన కథనం ప్రకారం ఆదివారం ఉదయం రాంనగర్ నుండి ద్విచక్రవాహనం పై ముల్కనూర్ కి వెళుతున్న వ్యక్తిని ఎల్కతుర్తి నుండి హుస్నాబాద్ కు వెళుతున్న మట్టి టిప్పర్ లారీ అజాగ్రత్తగా నడిపి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టగా బసిరెడ్డి శ్రీను(46) అక్కడికి అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. స్థానికులు చిన్నారులను ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న వంగర ఎస్సై దివ్య సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సేవ పరీక్ష నిమిత్తం హాస్పిటల్ తరలించారు. విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.కొద్ది రోజులగా తిప్పర్ల నుండి ప్రమాదలు జరిగి పలువురు మృత్యు వాత పడుతున్న అధికారులు స్పందించడం లేదని స్థానికులు ఆందోళన చేపట్టారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు.



# రెజోనెన్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో రెసోనెట్ నెట్-2026స్కాలర్‌షిప్ టెస్ట్ ఘనవిజయం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 09,(ప్రజా జ్యోతి)**: దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ఐ ఐ టి, ఎన్ ఐ టిలు మరియు మెడికల్ కాలేజీల ప్రవేశ పరీక్షలైన జేఈఈ ( మెయిన్ %ఁ% అడ్వాన్సుడ్ ), నీట్ కోచింగ్‌లలో అగ్రగామిగా నిలుస్తున్న రెజోనెన్స్ విద్యాసంస్థలు నిర్వహించిన రెసోనెట్%-%2026 స్కాలర్‌షిప్ మరియు ఫీ కన్సెషన్ ప్రోత్సాహక పరీక్షకు విద్యార్థులు ఊహించని స్థాయిలో స్పందించారు.ఆదివారం మధ్యాహ్నం నిర్వహించిన ఈ పరీక్షలో హన్మకొండ, వరంగల్, కాజీపేట ట్రై సిటీస్ తో పాటు ఇతర జిల్లాల నుండి వచ్చిన 2700కు పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పరీక్షను రెజోనెన్స్ వరంగల్ వారి మూడు సెంటర్లలో నిర్వహించారు.ప్రైవేట్ మరియు ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. బైపిసి ం నీట్ మరియు ఎంపీసీ ం జేఈఈ మెయిన్ %ఁ% అడ్వాన్సుడ్ కోర్సులకు అడ్మిషన్ కోరుకునే విద్యార్థులకు ఈ పరీక్ష ద్వారా 10 నుండి 100 శాతం వరకు ఫీజు రాయితీ లభించనుంది అని రెజోనెన్స్ ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి తెలిపారు.ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా




విద్యార్థులు చూపిన విపరీత స్పందన తమ సంస్థ సాధించిన అద్భుత ఫలితాల ప్రతిఫలమని ఆయన పేర్కొన్నారు. దేశంలోని ఐ ఐ టిలు, ఎన్ ఐ టిలు మరియు మెడికల్ కాలేజీలలో వందలాది సీట్లు సాధించడం రెజోనెన్స్ వరంగల్ విద్యార్థుల గర్వకారణమని ఆయన అభిమానం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.రెసోనెట్-2026 విజయవంతంగా నిర్వహణలో భాగస్వాములైన విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, అలాగే ప్రస్తుత మరియు మాజీ విద్యార్థులందరికీ ఛైర్మన్ లెక్కల రాజిరెడ్డి, డైరెక్టర్లు లెక్కల మహేందర్ రెడ్డి, మాదిరెడ్డి దేవేందర్ రెడ్డి, సి.ఎ.ఒ. లెక్కల రమ్య రాజిరెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పద్మశాలి కులస్తుల కార్తీకమాస సామూహిక వనభోజనాలు

**హసన్‌పర్తి, నవంబర్-9(ప్రజాజ్యోతి)**: కార్తీకమాసం సందర్భంగా పద్మశాలి కుల బంధువుల ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జాతరను తలపించేలా వనభోజన మహోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన పద్మశాలీలతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయి, భక్త మార్కండేయ నినాదాలతో మారుమోగింది.మార్కండేయునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా, అనంతరం పద్మశాలి జెండాను ఎగురవేసి భారీ బైకు ర్యాలీ ఎర్రగట్టు గుట్ట నుండి ఎర్రగట్టు సర్కిల్ వరకు శోభాయమానంగా కొనసాగింది. ర్యాలీలో మరమగ్గం ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీని మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు ప్రారంభించారు.తరువాత సామూహిక వనభోజనాలు ఆరగించి పండుగ వాతావరణంలో సంబురంగా గడిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల ఆటపాటలు, మహిళల దాండియా, మెహందీ పోటీలు సందడి చేశారు. విజేతలకు శాలువాలతో సన్మానించి మెమొంటోలు ప్రదానం చేశారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాలు మన సంస్కృతి సాంప్రదాయాలకు చిహ్నం. పద్మశాలీల ఐక్యత సమాజానికి



ఆదర్శం. మొదటిసారిగా జిల్లాలో ఇంత భారీగా వనభోజనం జరగడం గర్వకారణం" అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందకట్ల స్వామి మాట్లాడుతూ, "పద్మశాలీలు ఐక్యతకు ప్రతీక. రాబోయే రోజుల్లో అభివృద్ధి, సేవ, రాజకీయ రంగాల్లో పద్మశాలీల ప్రతిష్ట మరింత పెరగాలి" అన్నారు.కార్తీక దీపారాధనతో కార్యక్రమం ముగిసే వరకు పద్మశాలీలు ఉల్లాసంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తవూటం ఝాన్సీ రాణి రవీందర్, రాష్ట్ర రేషన్ డీలర్ సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్, జాతీయ ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, జిల్లా సమన్వయకర్త వద్నాల నరేందర్, జిల్లాల అధ్యక్షులు బచ్చు ఆనందం, ఆడెపు రవీందర్, కన్వీనర్ గడ్డం భాస్కర్, సహ కన్వీనర్ వైద్యం రాజగోపాల్, కార్యదర్శులు కేదాశి వెంకటేశ్వర్లు, దిద్ది రమేష్, గోరంటాల రాజు, మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం, కుసుమ సతీష్, సాంబారి సమ్మరావు, యువజన విభాగం అధ్యక్షులు పోరాండ్ల కృష్ణ ప్రసాద్, కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, జిల్లా మీడియా సమన్వయకర్త పులికంటి రాజేందర్, ఇతర పద్మశాలి కుల బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న ఆదిలాబాద్ జిల్లా జడ్జి

**కాళేశ్వరం, నవంబర్ 9.ప్రజాజ్యోతిః**
పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వరస్వామివారిని ఆదిలాబాద్ జిల్లా జడ్జి కే.. ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన ఆలయం ముందుకు రాగానే ఆలయ అర్చకులు అధికారులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనుబంధ ఆలయం లో అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం జడ్జి దంపతులకు స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించారు. వేద మంత్రాలతో ఆశీర్వదించి తీర్థప్రసాదలను అందజేశారు.




## మహిళా సాధికారతే లక్ష్యం
## గ్రామాల్లో సంఘాలు మరింత బలపడాలి

**2.70 కోట్ల రుణాల పంపిణీ: కుటీర పరిశ్రమలతో మహిళలకు కొత్త ఉపాధి మార్గం**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపు**







**నెక్కొండ నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** గ్రామాల్లో మహిళా సంఘాలు మరింత బలోపేతం కావాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆకాంక్షించారు. నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలో మహిళలకు డీఆర్డీఏ, ఎస్‌బీఐ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జూట్ బ్యాగుల తయారీ శిక్షణ కార్యక్రమం ముగింపు సభలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, డీఆర్డీఓ రాంరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ, ప్లాస్టిక్ నియంత్రణలో భాగంగా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడం అవసరం అన్నారు. మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వ సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, కుటీర పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, ముఖ్యంగా పాలు, పెరుగు, కూరగాయల పెంపకం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చని, నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా గ్రామాల్లోనే మార్కెట్‌ను పొందగలరని ఆయన వివరించారు. ఈ సందర్భంగా, గ్రామంలోని 14 మహిళా సంఘాలకు ఏకంగా 2 కోట్ల 70 లక్షల రూపాయల బ్యాంక్ లింకేజీ రుణాలను సంఘాల సభ్యులకు అందించారు. ఇది మహిళల ఆర్థికాభివృద్ధికి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ పీడీ రేణుకాదేవి, నర్సంపేట, నెక్కొండ మార్కెట్ ఛైర్మన్లు రావుల హరీష్ రెడ్డి, పాలయి శ్రీనివాస్, ఏపీఎం కిరణ్, పీసీసీ మెంబర్ రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మండల అధ్యక్షులు బక్కి అశోక్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, డీసీసీ ప్రధాన కార్యదర్శులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివ, మార్కెట్ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి, దుదిమెట్ల కొమురయ్య, బొమ్మెరాబోయిన రమేష్ యాదవ్, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్, దీక్షకుంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మెర్గు కుమారస్వామి, పులి నవీన్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుకు గుర్రై బాలుడు మృతి

**వైద్యుల నిర్లక్ష్యం తో మృతి చెందడం జరిగింది అంటూ దవాఖాన ముందు ఆందోళన చేపట్టిన బాధిత కుటుంబ సభ్యులు**

**ఏటూర్ నాగారం నవంబర్ 09 ప్రజా జ్యోతి :**
పాముకాటుకు గుర్రై తిరునగిరి రాజు-సంగీత కుమారుడు హరినాథ్ వయస్సు (7) మృతి చెందడం జరిగింది. రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య ఆదేశాల మేరకు ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ప్రభుత్వ దావఖానాలో వైద్యం అందించకపోవడంతో అంబులెన్సులో ఏటూరునాగారం తరలిస్తున్న క్రమంలో మృతి చెందడం జరిగింది. మండల కేంద్రంలో ఆదివారం బాధిత కుటుంబ సభ్యులు కన్నాయి గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ముట్టడించి ఆందోళన కార్యక్రమం చేపట్టారూ. వెంటనే స్పందించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి అప్సర్ పాష నాయకులు అక్కడికి చేరుకొని బాధితుడి యొక్క కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోస ని ఇవ్వడం జరిగింది. కుటుంబ సభ్యులతో స్థానికులతో మంత్రి సీతక్క ఫోన్ కాల్ లో మాట్లాడి ఎవరైతే వైద్య సిబ్బంది నిర్లక్ష్యం వహించారో వారిని వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే ఇకపైన ఎటువంటి అనర్థాలు జరగకుండా మండలంలో ఉన్నటువంటి ప్రజలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి తోడ్పడతానని అన్నారు. సూర్య మాట్లాడుతూ



వచ్చేటటువంటి రెండు మూడు నెలల్లో కన్నాయిగూడెం మండలానికి తన సొంత ఖర్చులతో ఒక ప్రత్యేక అంబులెన్స్ కేటాయించి అందరికీ అందుబాటులో ఉండే విధంగా మారుమూల ప్రాంతాలకు వైద్యం అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు. బాధిత కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మండల తహసిల్దార్ సర్వర్ మరియు ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మంగపేట ఎస్ ఐ టి వి ఆర్ సూరి . రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ అధ్యక్షుడు మంగళారం సత్యం పూజారి సత్యనారాయణ బొగ్గుల సుధాకర్ తడకల మధుకర్ మల్లికార్జున్ రాజబాబు సునార్కని సాంబశివ సునార్కని సురేందర్ దుర్గం బైరు కొరగట్ల మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గారి జన్మదిన వేడుకలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, నవంబర్ 9:**
ఆదివారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద గౌరవ శాసనసభ సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు జన్మదినం పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరపడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్టేవాడ సురేష్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కన్వీనర్ చిట్యాల అఖిల్ మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో **అలుపెరుగని శ్రామికుడు, నిస్వార్థ నేత** నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల పక్షాన పోరాడే కల్మషం లేని మనసున్న మారాజు భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత జననేత లిగౌ? శ్రీ భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పేద బడుగు బలహీన వర్గాల ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించడం లో ఎప్పుడు కూడా ముందు ఉండడం జరుగుతుంది. అభివృద్ధి పనుల్లో ముందంజలో సిసి రోడ్లు, మున్సిపాలిటీ తీసుకురావాల్సిన నిధులు అయితేనేమి, ఇండ్లు




లేని నిరుపేదల కుటుంబాలకి ఇందిరమ్మ ఇల్లు రావడంలో కృషి చేయడం కూడా చేశారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్పూర్తిగా కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో: జిల్లా ఉపాధ్యక్షులు పోతర్ల ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ తిలక్ చారి, రాజు, అనూప్, ప్రవీణ్, భాస్కర్, స్వాతి కిరణ్, రాజబాబు, రాజేష్, తదితరులు పాల్గొనడం జరిగింది.

# 32వ డివిజన్లో ఉచిత వైద్య శిబిరం



**వరంగల్ సిటీ, నవంబర్ 09(ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 32వ డివిజన్లో స్థానిక నేత పల్లం హరీష్ ఆధ్వర్యంలో ఆదివారం ఆకారపు వీరలక్ష్మి ప్రభుత్వ పాఠశాలలో పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పల్లం హరీష్ మాట్లాడుతూ డివిజన్ కి చెందిన పేద ప్రజలు ఆరోగ్యమే లక్ష్యంగా తన అమ్మ నాన్న ఆశయాలను ముందుకు తీసుకువెళ్తూ రాబోయే రోజులలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. ఈ వైద్య శిబిరంలో అనుభవం ఉన్న వైద్యుల ద్వారా చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలకు అన్ని రకాల వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో పల్లం హరీష్ తో పాటు స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి, మేరిపల్లి వినయ్, బుదరపు హరికృష్ణ, బైరి ప్రతాప్, గౌడ సందీప్, రాజు (రాజా), శ్రీను, సమ్మయ్య యాదవ్, కేదారి పద్మ, బ్రహ్మం, సతీష్, తాళ్ళపెల్లి శివ, నీలం వినీత్, పల్లం విజయ్, గోపాల్, అంకుష్, ప్రభు సాగర్ మరియు వైద్యులు, డివిజన్ ముఖ్య నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సక్రమ మార్గంలో నడపని ఆర్టీసీ బస్సులు

**-ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఆర్టీసీ డ్రైవర్లు-ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు**

**ఎల్కతుర్తి నవంబర్ 09 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రాంగ్‌రూట్‌లో నడుస్తున్న ఆర్టీసీ బస్సుల వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతున్నాయి. బస్టాండ్ పరిసరాల్లో సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజూ ప్రమాద భయంతో ప్రయాణిస్తున్నారు. ఆదివారం జరిగిన ఘటనలో స్థానికుడు నల్ల రాజిరెడ్డి తన ద్విచక్ర వాహనంపై యూ-టర్న్ తీసుకుంటుండగా, రాంగ్ రూట్‌లో వచ్చిన ఆర్టీసీ బస్సుతో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ సంఘటనపై రాజిరెడ్డి స్పందిస్తూ,పలుమార్లు ఆర్టీసీ అధికారులకు, ఫిర్యాదులు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అదే నిర్లక్ష్యంతో



ప్రమాదాలు కొనసాగుతున్నాయి" అని తెలిపారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులతో జరిగిన ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేసిన ఆయన, ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత సంబంధిత అధికారులదేనని అన్నారు. కనీసం ఇప్పటి నుంచైనా ఎల్కతుర్తి బస్టాండ్ ప్రాంతంలో రాంగ్‌రూట్ సమస్యను తక్షణమే పరిష్కరించి, ప్రతి బస్సు బస్టాండ్ లో ప్రయాణికులను దింపి వెళ్లాల్సిన బస్సులు బయట నడిరోడ్డుపై ప్రయాణికులను దింపి వెళ్తున్న బస్సులను కూడా బస్టాండ్ లో దింపే విధంగా స్పష్టమైన మార్గదర్శకాలు ఏర్పాటు చేయాలని ఆయన వేడుకున్నారు.

# వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు

**ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి**

**హనుమకొండ 09 నవంబర్ (ప్రజాజ్యోతి) :** వృత్తి విద్యలో శిక్షణ పొందిన యువతీ, యువకులకు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మర్కజీ తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష వారి సౌజన్యంతో ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల హనుమకొండలో జాబ్ మేళాను ఆదివారం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎ.వెంకట్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదవడం ద్వారా మాత్రమే కాకుండా వృత్తి విద్యలను అభ్యసించడం ద్వారా కూడా యువత నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పొందవచ్చునని తెలిపారు. అదే విధంగా వివిధ ప్రైవేట్ కంపెనీలు ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యలను అభ్యసించే విద్యార్థుల కొరకు అవకాశాలను ఇచ్చి నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా అవకాశాలను కల్పించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో 2015 సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశపెట్టిన ఈ వృత్తి విద్యా కోర్సులు 2030 నాటికల్లా అన్ని పాఠశాలకు విస్తరించనున్నట్లు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమం లో ప్రభుత్వ మర్కజీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి. రామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ 1200 మంది నిరుద్యోగ యువత ఉద్యోగం కొరకు ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ప్రతీ రాష్ట్రంలో సమగ్ర శిక్ష పరిధిలో వివిధ ప్రభుత్వ పాఠశాలలో వృత్తి విద్యను అభ్యసించిన యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు ఇవ్వడం కొరకు 24 ప్రైవేట్ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వృత్తి విద్య కోఆర్డినేటర్ బి. నాగేశ్వరరావు మాట్లాడుతూ వృత్తి విద్యను అభ్యసించడం ద్వారా యువత తమ యొక్క నైపుణ్యాలను పెంచుకొని స్వయం ఉపాధిని




పొందవచ్చునని, అదేవిధంగా ప్రభుత్వం కూడా వృత్తి విద్యలను ప్రభుత్వ పాఠశాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఏం ఓ డాక్టర్ బి మన్మోహన్ , హనుమకొండ మండల విద్యాశాఖ అధికారి జి.నెహ్రూ నాయక్, ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వి. జగన్నాథం, వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఒకేషనల్ టీచర్స్, ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు,ఎన్సిసి క్యాడెట్లు అధిక సంఖ్యలో ఉద్యోగార్థులు పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణం అంతా ఉద్యోగాల పర్వదినంగా కోలాహలంగా కనిపించింది. సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో వివిధ కంపెనీలకు ఎంపికైన 214 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. ఉద్యోగాలు పొందిన వారందరు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో ని వృత్తి విద్య ను అభ్యసించడమే ఈనాటి మా విజయానికి కారణమని పేర్కొన్నారువచ్చిన కంపెనీల సంఖ్య 24.రిజిస్ట్రేషన్ చేసుకుని జాబ్ మేళా లో పాల్గొన్నవారి సంఖ్య 682,ఉద్యోగాలకు ఎంపికైన వారి సంఖ్య 214 ఉందని తెలియచేశారు.

# షైన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 9 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ హంటర్ రోడ్డు డీ కన్వెన్షన్ హాల్ నందు షైన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు రిథమ్2025 ఫ్రెషర్స్ డే ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్ డి ఐ ఈ ఓ ఆర్ జె డి వరంగల్ డైరెక్టర్లు మూగుల రమ. ఏ కవిత జక్కుల శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా షైన్ విద్యాసంస్థల చైర్మన్ కుమార్ యాదవ్ విద్యార్థులు నేటి ఆధునికత లో భాగంగా ఉపయోగిస్తున్న మొబైల్స్ ఫోన్స్ ఇంటర్నెట్ మరియు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో కళాశాలల ప్రిన్సిపాల్స్ మారబోయిన రాజు గౌడ్, పి. శ్రీనివాస్,. ప్రశాంత్,



అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి వేడుకలు



**ఖానాపురం: నవంబర్ 9 (ప్రజా జ్యోతి):** భారత విప్లవ నిర్మాత అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి 41 వ వర్ధంతి సందర్భంగా ఖానాపురం మండలం బుధరావుపేటలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నర్సంపేట డివిజన్ కమిటీ కార్యదర్శి షేర్ మధు అధ్యక్షతన చంద్ర పుల్లారెడ్డివర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. భూమి భుక్తి దేశ విముక్తి కోసం పోరాడినచంద్ర పుల్లారెడ్డికి అరుణారుణ విప్లవ జోహార్లు అర్పించారు. ఈసందర్భంగా పార్టీ వరంగల్, భూపాలపల్లి, ములుగు, జిల్లా ఉమ్మడి కార్యదర్శి కోడి సోమన్న మాట్లాడుతూ అనేకమంది కమ్యూనిస్టు విప్లవకారులు భూమి భుక్తి విభక్తి నిరుద్యోగ సమస్య కోసం తమ అమూల్యమైన ప్రాణాలను తృణప్రాయంగా ప్రాయంగా అర్పించారన్నారు. అందులో భరతమాత వీర పుత్రుడైన విప్లవకారుడు చంద్ర పుల్లారెడ్డిని కోల్పోయిందన్నారు. చంద్ర పుల్లారెడ్డి 1967 లో రివిజనిస్టులతో తెగదెంపులు తర్వాత దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు విప్లవ పార్టీని స్థాపించడం జరిగిందని తెలిపారు. వారి మార్గదర్శకంలో గోదావరి లోయ రైతాంగ పోరాటం ఉధృతంగా సాగిందన్నారు, అనంతరం జరిగిన పరిణామాలలో సీపీఐ (ఎంఎల్ ) న్యూడెమోక్రసీగా పార్టీ అవతరించిందని తెలిపారు. కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి తన జీవితం యావత్తు ప్రజలకోసం, భూమి, భుక్తి, దేశ విముక్తి, కోసం అర్పించారని గుర్తు చేశారు. దక్షిణ భారతదేశంలో ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో విప్లవ కమ్యూనిస్టు పార్టీ పేరుతో కామ్రేడ్స్ పిట్టల రామనర్సయ్య, రాయల సుభాష్ చంద్రబోస్ తదితరులతో కలిసి ప్రతిఘటన సాయుధ దళాలను ఏర్పరిచి భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం ప్రజల హక్కుల కోసం పోరాడాడన్నారు. అనంతరం పరిణామ క్రమంలో పుల్లారెడ్డి స్థాపించిన సైదాంతికరించిన పార్టీ కామ్రేడ్ పుల్లారెడ్డి నాయకత్వంలో భారతదేశంలో వివిధ ఎం ఎల్ పార్టీలు ,గ్రూపులు కామ్రేడ్ సత్యనారాయణ సింగ్ లాంటి వారితో కలిసి సీపిఐ (ఎం ఎల్ ) గా అవతరించిందన్నారు. కామ్రేడ్ పుల్లారెడ్డి ఆధునిక రివిజ నిజానికి ,అతివాద , మితవాదానికి వ్యతిరేకంగా పోరాడి పార్టీని సరైన లైన్ లో నిలిపాడన్నారు. వారి ఆనాటి ప్రయత్నమే పార్టీ దినదినం అభివృద్ధి చెంది ఈరోజు సీపిఐ (ఎం ఎల్ )న్యూడెమోక్రసీగా అవతరించిందని అన్నారు. గోదావరి లోయ అటవీ ప్రాంతంలో లక్షలాది ఎకరాల పోడు భూములను అమరుడు కామ్రేడ్ పుల్లారెడ్డి నాయకత్వంలో పార్టీ, సాయుధ ప్రతిఘటన దళాలు గిరిజనులకు పంచి వారి ఆకలి సమస్యను కొంత వరకు పార్టీ తీర్చగలిగిందన్నారు. గిరిజనులలో చైతన్యం తీసుకు రాగలిగిందన్నారు. మనం అంతా శ్రమించి విప్లవ స్ఫూర్తితో పార్టీని అన్ని వర్గాల ప్రజల్లోకి తీసుకెళ్లి సంఘటి తపరిచి, పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయటమే వారికి మనం అర్పించదగ్గ నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ , ప్రజా సంఘాల జిల్లా, డివిజన్ నాయకులు దండగుల సంపత్ కుమార్ , నారగాని శ్రీను , గుండ గాని హేమంత్ , చిర్రక్రాంతి కుమార్ , కోడిఅయిలయ్య, గట్లసతీష్ , కొమ్మురాజు, బొమ్మకంటి ఉప్పలయ్య , వేల్పుల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రసిద్ధి పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవస్థానం

**అమ్మవారిని పూజలో హీరో రాజ్ తరుణ్**

**హనుమకొండ 09 నవంబర్ (ప్రజాజ్యోతి):** ఆదివారం భద్రకాళి ఆలయానికి విచ్చేసిన సినీ హీరో రాజ్ తరుణ్ నీ ఆలయ సూపర్డెంట్ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ ఓరుగంటి పూర్ణ తోసుపునూరి వీరన్న అమ్మవారి సన్నిధిలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం అర్చకులు ఆశీర్వచనం తీసుకున్నారు. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ... కాకతీయుల ఆరాధ్య దైవం ఉన్నటువంటి ఓరుగల్లు భద్రకాళి అమ్మవారిని సందర్శించుకుని పూజా కార్యక్రమాలలో నిర్వహించడం సంతోషకరంగా ఉందని తెలిపారు ఆలయ సిబ్బందికి డైరెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# ఫాదర్ తాటికొండ జోసెఫ్‌కి జన్మదిన శుభాకాంక్షలు



**వరంగల్, నవంబర్ 09 (ప్రజాజ్యోతి):** వరంగల్ మేత్రాసనం ఫాతిమా నగర్ పాస్టరల్ సెంటర్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఫాదర్ తాటికొండ జోసెఫ్ జన్మదినం సందర్భంగా తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షుడు సందేల రాజు స్వీట్ తినిపించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సందేల రాజు మాట్లాడుతూ.. ఫాదర్ జోసెఫ్ తన సేవల ద్వారా క్రీస్తు ప్రేమను మరెందరికో చేరుస్తున్నారని, ఆయన పాస్టరల్ సేవలు ప్రార్థనలు, ప్రేమ, త్యాగం, దైవానుగ్రహానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేవుని కృపతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, ప్రభు యేసు మంచి ఆరోగ్యం, ఆనందం, శాంతి, ఆశీర్వాదాలతో నిండిన ఆయురారోగ్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

# బాలుడి మృతదేహంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముట్టడి

**-విధుల్లో నిర్లక్ష్యం వహించిన వైద్యుడు, వైద్య సిబ్బందిని సస్పెండ్ చేయాలి**

**-మంత్రి సీతక్క హామీతో ధర్నా విరమణ**



**కన్నాయిగూడెం, నవంబర్ 09(ప్రజా జ్యోతి):** విధుల్లో వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా 7సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం గూర్రేవుల గ్రామంలో చోటుచేసుకుంది. గూర్రేవుల గ్రామానికి చెందిన తిరునగిరి రాజు, సంగీత దంపతుల కుమారుడు హరినాథ్ (7)ఇంటి ఆవరణలో ఆడుకుంటుండగా నాగుపాము కాటు వేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రావడం జరిగింది. స్థానికంగా విధుల్లో ఉండవలసిన వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో స్టాఫ్ నర్స్ పాము కాటుకి యాంటీడోస్ ఇంజక్షన్ లేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడంతో చేసేదేమి లేక పసరు మందు కోసం నాటు వైద్యుడుని సంప్రదించారు. బాలుడి పరిస్థితి విషమించడంతో నాటు వైద్యుడు వైద్యానికి నిరాకరించడంతో చేసేదేమిలేక 108 అంబులెన్సులో ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించారు. ఏటూరునాగారంలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. ఆదివారం పలు దినపత్రికల్లో వచ్చిన కథనాలతో ఆగ్రహించిన కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు మృతదేహంతో కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ముట్టడించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటం లేదని, ప్రథమ చికిత్సకు ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సిబ్బంది సమాచారం మేరకు ఏటూరునాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ హాస్పిటల్ వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేశారు.

# కాశీ విశ్వేశ్వర స్వామికి ప్రత్యేక అభిషేకం మహోత్సవం



**రఘునాథపల్లి, నవంబర్ 9 ( ప్రజాజ్యోతి):** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం. రఘునాథపల్లిలో కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో లగిశెట్టి బిక్షపతి బాలమని ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం మరియు చిక్కడపల్లి ఆర్యవైశ్య సంఘం గౌరవ సభ్యులు ప్రతినిధుల సమక్షంలో ఆలయంలో కాశి విశ్వేశ్వర స్వామి వారి కి అభిషేక మహోత్సవం జరిగినది తదుపరి. ఈరోజు ఉసిరి చెట్ల కింద శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు పూజలు జరిగినాయి. ఈ కార్యక్రమంలో 100 జంటలు పాల్గొన్నారు. తదుపరి వనభోజనాలు లగిశెట్టి విజయ గంగాధర్ దగ్గర ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. తదుపరి శ్రీరామదాసు భజన మండలి టీవీస్ సేవా సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు మాన్యపు. సిద్దేశ్వర స్వామి పర్యవేక్షణలో నిర్మల్ డిస్టిక్ లింగాపూర్ శ్రీ భవాని మాత భజన మండలి శ్రీమతి గంగవ్వ బృందం. మరియు శ్రీ వెంకటేశ్వర భజన మండలి. గంగారాం బృందం రెండు బృందాలు పాల్గొని భజన చేసినందుకు. మెమెంటో ప్రశంస పత్రాలు. శాలువాలతో మండలి అధ్యక్షులకు సన్మానం చేయడం జరిగింది. తదుపరి వనభోజనాలలో ఈరోజు సుమారు 300 మందికి పైగా పాల్గొన్నారు.

# స్వామి వారికి శంకు, చక్ర, నామాల ప్రతిష్టాపన



**హసన్‌పర్తి,నవంబర్-9(ప్రజాజ్యోతి):** ఎర్రగట్టుగుట్ట శ్రీనివాస కాలనీకి చెందిన పోలంపల్లి రాజశేఖర్-సంధ్యారాణి దంపతులు ఆదివారం ఎర్రగట్టుగుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో శంకు చక్ర నామాల ప్రతిష్టను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గుత్తికొండ ఓదెలు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు జీల సురేష్ యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా కాలనీ సభ్యులైన అమీర్ శెట్టి శ్రీనివాస్, నరేందర్, సురేందర్, వాసుదేవ రెడ్డి, వీరస్వామి, కొమురయ్య, ప్రతాప్, సారయ్య తదితరులు హాజరయ్యారు. భక్తులతో నిండిన వాతావరణంలో స్వామివారి అభిషేకాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

# ప్రతిష్టాపన మహోత్సవం కరపత్రికలు ఆవిష్కరణ



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్09:** గణపురం మండల కేంద్రంలో పట్టాభి రామాలయంలో ఆదివారం ఆలయ ఈనెల 14 15 16 తేదీల్లో గణపతి నవగ్రహ శివలింగ నందీశ్వర అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన ఉత్సవానికి సంబంధించిన కరపత్రికలను గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది ఆలయ కమిటీ మాట్లాడుతూ అంగరంగ వైభవంగా నిర్వహించబోవు ప్రతిష్టాపన మహోత్సవానికి ఆలయంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది గణపురం గ్రామంలో ఎంతో వైభవోపేతంగా నిర్వహించబోనున్న ప్రతిష్టాపన మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని తిలకించగలరని తెలిపారు 16వ తారీకు ఆదివారం ప్రతిష్టాపన అనంతరం ఆలయం గోపురంపై ప్రతిష్టించిన సుదర్శన చక్రానికి శత కలశ కుంభాభిషేకం నిర్వహించబోతున్నట్లు తెలిపారు ఈ కుంభాభిషేకం 100 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుంది కాబట్టి రామాలయంలో ఈ సంవత్సరం ప్రతిష్టాపన సందర్భంగా వేదమంత్రాలతో ఈ కుంభాభిషేకం నిర్వహించబోతున్నాము కావున ఈ కుంభాభిషేకానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నర గలరని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు ఆలయ కమిటీ అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల దారికి అడ్డుపడుతున్న మహిళ



**రఘునాథపల్లి నవంబర్ 09( ప్రజాజ్యోతి):** రైతులు బావుల దగ్గరికి వెళుతుండగా దారికి అడ్డుపడుతు రైతులను ఇబ్బందులు పెడుతున్న మహిళ పై చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం వివరాల్లోకి వెళ్లితే రఘునాథపల్లి మండలంలోని కొమ్మల గ్రామానికి చెందిన గుండబోయిన లక్ష్మి ( బొంబాయి లచ్చమ్మ) అనే మహిళా రైతుకు గుండవేని తాళ్లల్లో సుమారు ఏడెకరాల భూమి ఉంది. అదే ప్రదేశంలో 20 మంది రైతులకు సంబంధించిన వ్యవసాయ భూములు ఉన్నాయి. ఇట్టి భూములకు గత 50 సంవత్సరాల క్రితం నుండే బావు లకు వెళ్లేందుకు దారి ఉండేది. అదే దారి మీదుగా ట్రాక్టర్లు ఎడ్ల బండ్లతో వెళ్లి రైతులు వ్యవసాయ పనులు చేసుకుని జీవనం సాగించేది. గత కొన్ని నెలల క్రితం గుండవెల్లి లక్ష్మి కి వారి దాయదులకు భూముల విషయంలో గొడవలు జరగగా ఈ దారి నాది ఎవరు వెళ్లొద్దని రైతన్నలను ఇబ్బంది పెట్టేది. దీంతో రైతులు చేసేదేమీ లేక సమస్యను పరిష్కరించుకునేందుకు గ్రామములోని పెద్దలను ఆశ్రయించారు. దీంతో పెద్దమనుషులు రైతులను ఒక తాటికి చేర్చి బాటకు రైతుల నుండి రూ. 5 లక్షలు ఇవ్వడం జరిగింది. అప్పటినుండి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా తమ బావుల వద్దకు వెళుతున్నారు. మళ్లీ ఏమైందో తెలియదు గానీ లక్ష్మి బావుల వద్దకు వెళుతున్న రైతులకు అడ్డుపడుతూ వారిపై దూషణలు చేస్తూ దారి లేదు అని ఇబ్బందులకు గురిచేసింది. ఇదే విషయాన్ని పోలీసు ఉన్నతాధికారులకు రెవెన్యూ అధికారులకు గ్రామస్తులు చెప్పిన వినకుండా రైతులను పై దాడి చేసే ప్రయత్నం చేస్తుంది. విసుగెత్తిన రైతులు కోర్టును ఆశ్రయించగా కోర్టులో కేసు నడుస్తుంది. అయినప్పటికీ రైతులను ఇబ్బందులకు గురిచేస్తూనే ఉంది. లక్ష్మీ రైతులతో గొడవలు చేసినప్పుడల్లా రైతులు ముందుకెళ్తే వారిపై చేయి చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఎదురు దాడి చేసేందుకు రైతులు ప్రయత్నించిన మహిళాపై చేయి చేసుకుని గొడవలకు దిగితే ఇబ్బందులు పడతామని భయపడుతూ రైతులు ఇబ్బందులు ఆందోళన చెందు తున్నారు. గ్రామంలో ఎవరు చెప్పినా వినకుండా నియంతల వ్యవహరిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాటకు ఇబ్బందులు కలిగిస్తున్న మహిళలపై చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా కోరుతున్నట్లు రైతులు పేర్కొన్నారు. కోరిన వారిలో మైలారం వెంకటేశ్వర్లు, గుండావెని శ్రీకాంత్, పెరబోయిన కొమురయ్య, పెరబోయిన కుమార్, అశోక్ ముక్కెర పరశురాములు, ముక్కెర రాజు, ముక్కెర కుమార్ తాటిపల్లి వెంకన్న, గడెం సునీత, వెలిశాల ఎల్లమ్మ, గుర్రం ఉపేందర్ మారోజు లక్ష్మీనారాయణ, వద్దెర లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచిన ముత్యం నిహానిష్ రాజు



**రాయపర్తి నవంబర్ 9 ప్రజాజ్యోతి:** ప్రపంచ ఫునాకోషి షోటోకాన్ కరాటే సంస్థ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా భద్రకాళి ఆలయం గార్డెన్లో జరిగిన పదవ జాతీయ కరాటే పోటీలను ఆదివారం నిర్వహించారు. ఈ పోటీలలో వర్ధన్నపేట ఆల్ఫోర్స్ పాఠశాలలో చదువుతున్న ముత్యం నిహానిష్ రాజు అండర్ 7 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచాడు. అలాగే అండర్ 12 విభాగంలో తూళ్ల నితిల నేహ మొదటి స్థానంలో నిలిచింది. వీరిద్దరూ చిన్నాల కుమార స్వామి ఆధ్వర్యంలో సుమన్ చోగామి అనే కోచ్ వద్ద శిక్షణ పొందారు. బాగాచిన్నారులనుపలువురు అభినందించారు.

# మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే జిఎస్సార్ జన్మదిన వేడుకలు

## జిల్లా నాయకులు బాబురావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్09:** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జన్మదిన వేడుకలను మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గుడ్ లైఫ్ స్కూల్ ఆవరణంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని బాబురావు ప్రారంభించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రక్తదాన శిబిరంలో మండలంలోని సుమారు 50 మంది రక్తదానం చేశారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల హాస్పిటల్ సిబ్బంది రక్తదాన శిబిరంలో రక్తాన్ని సేకరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని హిమ బిందు వైద్య శిబిరంలో సిబ్బందితో కలిసి సేవలందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పుల్లూరి బాబురావు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం పూర్తి చేస్తున్నారని అన్నారు. నిరుపేదల కోసం నిరంతరం కష్టపడి పనిచేసే మనస్తత్వం వల్ల గండ్ర సత్యనారాయణరావు ఈ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజల ఆశీస్సులు పొంది నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాల నరసయ్య,ఎన్ ఎస్ ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కోటంచ ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, నాయకులు మేడం ఉమేష్ గౌడ్, పున్నం రవి, ఎర్రబెల్లి రవీందర్ రావు, పటేమ్ శంకరయ్య, బల్గురి రాజు, చిగురు మామిడి కుమారస్వామి, మటిక సంతోష్, పాతపెల్లి సంతోష్, పొనగంటి వీరబ్రహ్మం, మేకల రవికుమార్, బండారి దేవేందర్, మేకల బిక్షపతి, మైస బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, కోలేపాక సాంబయ్య, బొజ్జం రవి, కోయిల క్రాంతి, గండి తిరుపతి,ముదురు కొల్ల తరుణ్, కొమర్రాజు భాస్కర్, పున్నం సాయి, మేకల శివ, చిలువేరు విష్ణు, పున్నం ప్రవీణ్ తది తరులు పాల్గొన్నారు.

# బుగులోని శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరకు రూ 12,22,670/- ఆదాయం



**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్ 9:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని బుగులోనీ కొండల్లో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక జాతర ఈ సంవత్సరం అత్యంత విజయవంతంగాముగిసింది. భక్తుల అఖండ విశ్వాసం,విరాళాలు, సేవా కార్యక్రమాలతో ఆలయం రికార్డు స్థాయిలో ఆదాయాన్ని సమకూర్చింది. ఈ ఏడాది జాతర ద్వారా మొత్తం లిరూ. 12,22,670/-లిఆదాయం లభించినట్లు జాతర ఈవో బిల్ల శ్రీనివాస్,చైర్మన్ గంగుల రమణారెడ్డి వెల్లడించారు. ఆదాయ వివరాలను విడుదల చేస్తూ వారు తెలిపారు ు హుండీ ద్వారా రూ. **లి5,99,709/-, టెండర్ల ద్వారా రూ. లిలి3,18,000/-, ప్రత్యేక దర్శనం ద్వారా రూ. లిలి2,39,900/-, అర్చన ద్వారా రూ. లిలి17,750/-, కేశ ఖండన ద్వారా రూ. లిలి18,250/-, తై బజార్ ద్వారా రూ. లిలి22,150/-, గండ దీపం ద్వారా రూ. లిలి3,890/-, భక్తుల విరాళాల రూపంలో రూ. లిలి3,021/-లి** లభించాయని తెలిపారు. ఇతర నగదు కానుకలతో పాటు, భక్తులు స్వామివారికి లి2 గ్రాముల బంగారం, లిలి208 గ్రాముల వెండిలిను భక్తి భావంతో సమర్పించారు. జాతర సందర్భంగా ప్రతి రోజు వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం కోసం బ ు గ ు లో నీ కొ ం డ ల కు త ర లి వ చ్చా రు . ప్రత్యేకపూజలు,కళ్యాణోత్సవం, గరుడ సేవ వంటి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. జాతర సాఫీగా సాగేందుకు దేవాదాయ శాఖ, పోలీసు, వైద్య, పంచాయతీ శాఖలు సమన్వయంతో పనిచేశాయి. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్, జాతర చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ **ఎన్. కవిత, రేగొండ ఎస్సైలు లిలికే. రాజేష్, లిలిత్రిలోక్ నాథ్ రెడ్డి** తదితరులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం అధిక ఆదాయం రావడం, భక్తుల సంఖ్య పెరగడం స్వామివారి కృపగా భావిస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తుల సహకారంతో వచ్చే ఏడాది జాతరను మరింత విశిష్టంగా నిర్వహించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చైర్మన్ గంగుల రమణారెడ్డి పేర్కొన్నారు.

# శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయం రెడ్డి గుడిని సందర్శించిన

## ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్09:** గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయ కళాక్షేత్రం శ్రీ నాగలింగేశ్వర ఆలయం రెడ్డి గుడి లో కార్తీకమాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం శివ పార్వతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు దానిలో భాగంగా ఆదివారం మాజీ స్పీకర్ మధుసూదనాచారి ఆలయాన్ని సందర్శించడం జరిగింది ఆలయ అర్చకులు కొలనుపాక భద్రయ్య వారిని సాగరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారిని ఆలయ కమిటీ సభ్యులు కళ్యాణం నిత్య దాత మోటుల రవీందర్ సరిత దంపతులు వారిని శాలువతో పూలమాలలతో సత్కరించడం జరిగింది ఆలయ అర్చకులు ప్రసాదాలు వితరణ జరిగింది మధుసూదనాచారి మాట్లాడుతూ కాకతీయ చరిత్ర కలిగిన రెడ్డి గుడిని మరింత అభివృద్ధి చేసే విధంగా తోడ్పడతానని తెలిపారు అదేవిధంగా కాకతీయ కలను భావితరాలకు అందించాలని తెలిపారు. వారివెంట గంజి జన్నయ్య రత్నం రవి కుమార్ ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చింది

**-రాతి నిర్మాణాలు ఎంతో అద్భుతం**

**-ఇక్కడి శిల్ప సంపద ఎంతో ఆకట్టుకుంది**

**-ఐఏఎస్ ల శిక్షణ బృందం**

**-కోటగుళ్ల సందర్శన స్వామి వారికి ప్రత్యేక పూజలు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్09:** గణపురం మండలకేంద్రం లోని కాకతీయులు నిర్మించిన కోటగుళ్ళ సందర్శన కొత్త అనుభూతిని మిగిల్చిందని శిక్షణ ఐఏఎస్ బృందం తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. భూపాలపల్లి జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం ఐఏఎస్ శిక్షణ బృందం 12 మంది అనురాగ్ రంజన్, వటాస్ రాజ్, కృష్ణ ఝా,విపశయన తన్వర్,కృష్ణ సి,విశేష్ సింగ్,తుషార్ సింగ్,ఆదిత్య సింగ్,మయాంక్ ఖండేల్వాల్,మణిమాల ఎన్,విశాల్ సింగ్,పవార్ అక్షయ్ విలాస్,రితికా రాత్, కోటగుళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో సాంప్రదాయబద్ధంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం వారు ఆలయ విశిష్టతను సీనియర్ జర్నలిస్ట్ రచయిత తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ చరిత్రను తెలుసుకొని వారు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటగుళ్లను సందర్శించడం ఇక్కడి ఆలయాల నమూనా తమను ఎంతో ఆకట్టుకుందని రాతి కట్టడాలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. సుమారు గంటపాటు ఆలయ ప్రాంగణంలోనే గడిపి ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. వారి వెంట గణపురం ఎస్ఐ రేఖ అశోక్ మహా ముత్తారం డీటీ , సందీప్, గణపురం ఆర్ఐ చెక్క దేవేందర్, గుడాల తిరుపతి రెవిన్యూ సిబ్బంది ఉన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో ప్రత్యేక పల్లకి సేవ

**-చవితి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ**





జగిత్యాల టౌన్, నవంబర్ 09, ప్రజాజ్యోతిః జగిత్యాల పట్టణములోని చింత కుంట చెరువు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో 2025 నవంబర్ 9 ఆదివారం భానువాసరే కార్తీక మాసం శుక్ల పక్షం చవితి పర్వదినం పురస్కరించుకుని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవను జరుపుకున్నారు సూర్య భగవానుని విశిష్టతను ఆచార్యులు నరేష్ వివరిస్తూ ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూసాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు.ఈరోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము,ఆయుష్మానుభవం విజయం, ధనం,ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.ఈ పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు యిట్టి కార్యక్రమములో ఫౌండర్ ,ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస్, భారతాల రాజసాగర్, వడ్ల గట్ట శంకర్, వడ్ల గట్ట గోపి,ఎల్ల మెల్లి సత్యనారాయణ,రాజేష్, సత్యనారాయణ, మహేందర్, మదన్, అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షులు వసీం**

కోరుట్ల,నవంబర్ 09 ప్రజాజ్యోతిఃజూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్





పార్టీ జెండా ఎగురవేస్తామని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో 68,69,70 బూత్ లలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావులతో కలిసి జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం తదితర నాయకులు ఇంటింటికీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు వసీం మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముస్తాక్ అహ్మద్ (మున్ను), ఆమేర్, రిహన్, అక్బర్, అబ్బు, ఖయ్యూం, కప్తాన్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్ఎస్ అవినీతిపరులకు ఓట్లు వేస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుంది

**- పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**

**- ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో జూబ్లీహిల్స్‌లో ఇంటింటి ప్రచారం**





ఆత్మకూర్, నవంబర్ 9 (ప్రజాజ్యోతి):టీఆర్ఎస్‌నేతల మాయమాటలు నమ్మి ఓట్లు వేస్తే రాష్ట్రం వంట్లే అధోగతి పాలవుతుందనిపరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి గత వారం రోజులుగా జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో ఇంటింటి ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మంత్రి సీతక్క, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్, ఛైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు. మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. గత పదేళ్ల క్రితం బిఆర్ఎస్ నేతల మాయమాటలు నమ్మి ప్రజలు ఓట్లు వేసినందున ధనిక రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా మారిందని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే సాధ్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించి టీఆర్ఎస్ నేతలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు, అర్హులైన వారికి సంక్షేమ పథకాలు సమర్థంగా అందుతున్నాయని అన్నారు. గత పదేళ్లలో టీఆర్ఎస్ నేతలు మాత్రమే లబ్ది పొందారని, సాధారణ ప్రజలకు ఎలాంటి ప్రయోజనం అందలేదని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలంటే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని మాదాసి శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో యూత్ నాయకులు ఎం. క్రాంతి, రామకృష్ణ, రేగుల రాజు, శీలం నరేష్, పాషా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి

**-మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి**




**జగిత్యాల టౌన్, నవంబర్ 09,ప్రజా జ్యోతిః** జగిత్యాల పట్టణం స్థానిక ఇందిరాభవన్లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి మీడియా సమావేశం మాట్లాడుతూ ప్రజా ఆస్తులను కాపడటం బాధ్యతగా భావించాలి.నా ప్రజా జీవితంలో నా బాధ్యత నిర్వాహణలో భవిష్యత్‌కు ఉపయోగపడేలా ఎస్సారెస్పీ ధరూర్ క్యాంపు ఆస్తులను పరిరక్షించాను. దేవాదాయ ఆస్తులను సైతం కాపాడాను. మున్సిపల్ ఆస్తులను ప్రభుత్వ ఆస్తులను భావించి కాపడటం బాధ్యతగా భావిస్తున్నా.1952 లో జగిత్యాల పట్టణంలో పెట్రోల్, డిజిల్, కిరోసిన్ కోసం ఔట్‌లెట్ ఏర్పాటు కోసం 20 గుంటల స్థలం వివాదంపై కిబాలపై జరిగిందని డ్యాక్యుమెంట్ తెరపైకి వచ్చింది.దీనిపై అనేక అనుమానాలు కూడా ఉన్నాయి. దారం వీర మల్లయ్య కు స్థలం వినియోగం కోసం ఇచ్చారు.1964 స్థల వివాదం తలెత్తింది.అప్పుడు వారు ఓనర్‌షిప్ దాఖలు చేయలేదు.1975 వరకు కిబాల పత్రం తెరమీదకు రాలేదు ఆ తర్వాత జిరాక్స్ పత్రం తెచ్చారు. కిబాల ద్వారా జరిగిందని డ్యాక్యుమెంట్ తెరకెక్కించారు. దీనిపై అనేక అనుమానాలు ఉన్నాయి.దార వీరమల్లయ్య ఉన్నన్ని రోజులు కిబాల ఎందుకు తెరమీదకు రాలేదు. ఆయన చనిపోయిన తర్వాత మాత్రమే కిబాల పత్రం వచ్చిందంటే అనుమానాలకు తావిస్తుంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా యాజమాన్య హక్కులపై ఏ కోర్టులోనూ ప్రయత్నం చేయలేదు. డివిజన్ బెంచ్ జడ్జిమెంట్‌లో చట్టపరంగా చర్యలు తీసుకునే వరకు కొనసాగించవచ్చని తీర్పుచెప్పారు. 1975 తర్వాత వారసులు కిబాల తెరమీదకు తెచ్చారు.ఎక్కడా కూడా ఓనర్ షిప్‌పై ప్రయత్నాలు చేయలేదు. జిరాక్స్‌పై అభిప్రాయం వ్యక్తం చేయటం సాధ్యం కాదని హైకోర్టు వెల్లడించింది. మంచాల కృష్ణ ఒరిజనల్ కిబాలను హైకోర్టుకు, డివిజన్ బెంచ్‌కు దాఖలు చేయలేదు.కోర్టులో కేసు గెలువాలంటే ఒరిజనల్ డ్యాక్యుమెంట్ దాఖలు చేయాలి. ఎందుకు చేయలేదు హైదరాబాద్ లాగా హైడ్రా ఉంటే ఇప్పటికే కూల్చేవారు వేములవాడలో కోర్టు ఇంజక్షన్ ఉన్నా కొట్టేశారు. కరీంనగర్‌లోనూ స్మితా సబర్వాల్ తొలగించాలి.యాజమాన్యపు హక్కులు లేని ఆస్తిని ఇతరులకు ఎలా అమ్ముతావు. అమాయకులకు యాజమాన్యపు హక్కు లేకుండానే కొంత ఆస్తిని అమ్మాడు.దారం వీరమల్లయ్యకు ఇవ్వబడింది.ఇది వారసత్వపు ఆస్తి కాదు.సీఎం రేవంత్‌రెడ్డి హైడ్రా ద్వారా రూ.60 వేల కోట్ల ఆస్తులను చేజిక్కించుకుంది.-రూ.100 కోట్ల ఆస్తిని చేజిక్కించుకోవాలి వీరమల్లయ్య ఉన్నన్ని రోజులు కిబాల తెరమీదికి రాలేదని వాస్తవం కాదా?1952లో ఇస్తే కిబాలలో 1958లో రాశారు.మున్సిపల్ అధికారులు కుమ్మక్కయ్యారు అందరిపై చర్యలు తీసుకోవాలి అండదండలు ఉన్నాయని బెదిరిస్తున్నాడు మంచాల కృష్ణ దగ్గరకు రాత్రి పూట పోలేదు ఆర్యవైశ్య సంఘం మద్దతు కోసం ఆయన వద్దకు వెళ్లాను.అందుకు ముందు ఆయన పై రెండు సార్లు ఫిర్యాదు చేశాను.జనరేటర్ ప్రమాదకరంగా ఉందని ఫిర్యాదు చేశాను.జీవన్‌రెడ్డి మంచాల కృష్ణ ఇంటికి వెళ్లాడని పేర్కొనటం విడ్డూరంగా ఉంది. ఎమ్మెల్యే వారి తాతలు కొనుక్కున్నారని సర్టిఫికెట్ ఎలా ఇస్తారు.మీరు డాక్యుమెంట్ చూశారా ఏ పర్పస్ కి ఇచ్చారు ఏంటి మీరు కలెక్టర్ విచారణ కమిటీ వేశారు విచారణ కమిటీ విచారణ చేస్తుంది.ఒక ఎమ్మెల్యే 70 సంవత్సరాల క్రితం వాళ్ల తాతలు ముత్తాతలు కొన్నారని చెప్పడం అనేది విచారణ కమిటీని ప్రభావితం చేస్తుందా చేయదా మీరు విజన కమిటీని ప్రభావితం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇదేనా ఒక ఎమ్మెల్యే బాధ్యత మీరే సర్టిఫికెట్ ఇస్తే ఇంకేముంది.విచారణ కమిటీని ప్రభావితం చేయాలనే ఒక ఆలోచన తోని అనుకూలంగా మల్చుకునే ప్రయత్నం మున్సిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇచ్చారు?సత్యవంతునివి కిబాల ఒరిజనల్‌ను ఎందుకు సమర్పించలేదు ఎమ్మెల్యే ఇప్పటికైన వాస్తవాలు పరిశీలించాలి జడ్జిమెంట్ కాపీ, కిబాల కాపిని తెప్పించుకుని ఎమ్మెల్యే పరిశీలించాలి. ఇది 100% మున్సిపల్ రెజ్యూమ్ చేసుకోవాలి చేసుకుంటది అని అన్నారు.